ఉత్తమ జర్నలిస్టుగా కములు గంగాధర్

ఆర్మూర్, ఫిబ్రవరి 1 (న్యూస్‌ఫ్లాష్): నిజామా బాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతంలో ఉత్తమ జర్నలిస్టుగా ఆంధ్రజ్యోతి విలేకరి కములు గంగాధర్‌ను స్థానిక విజయ్ పబ్లిక్ స్కూల్ పాఠశాల నిర్వాహకులు గుర్తించి పాఠశాల వార్షికోత్సవంలో ఆయనకు వేయి రూపాయల నగదు, ప్రశంసా పత్రాన్ని ఆంధ్రభూమి వార పత్రిక ఎడిటర్ కనకాంబ రాజు ద్వారా అంద జేశారు. అభ్యుదయ భావాలు కలిగి ప్రజా సమస్యలను ప్రభు త్వం దృష్టికి తెస్తూ ఆలోచించ దగ్గ వ్యాసాలు పాఠకులకు అందిస్తున్న జర్నలిస్టుకు ప్రోత్సహకరంగా సంవత్సరానికి ఒక జర్నలిస్టు చొప్పున ఈ బహుమతి ప్రశంస పత్రం అందజేస్తామని విజయ్ పబ్లిక్‌స్కూల్ పాఠశాల నిర్వాహకురాలు శ్రీమతి అమృత లత అన్నారు.

ఆంధ్రభూమి
తేదీ: 2-2-1992

4/92

జర్నలిస్టుకు సన్మానం

ఆర్మూర్, ఫిబ్రవరి 1 (న్యూస్‌టుడే): ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ వారు ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఇచ్చే ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు గాను 1991వ సంవత్సరానికి ఆర్మూర్ ఆంధ్రజ్యోతి విలేకరి కములు గంగాధర్‌ను ఎంపిక చేశారు. 1991వ సంవత్సరంలో మంచి వార్తలు వ్రాసినందుకుగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. బుధవారం టాలెంట్ షో సందర్భంగా విజయ్‌పబ్లిక్ స్కూల్‌వారి తరపున ఆంధ్రభూమి వారపత్రిక ఎడిటర్ సి. కనకాంబ రాజు ఉత్తమ జర్నలిస్టు కములు గంగాధర్‌కు పూలమాలవేసి సన్మానించారు విజయ్ పబ్లిక్ స్కూల్ తరపున వెయ్యి రూపాయల నగదును ఆయనకు అందచేశారు.

తేదీ: 2-2-1992

5/92

'టాలెంట్‌షోలు' విద్యార్థుల ప్రతిభను ప్రదర్శిస్తాయి
విజయ్ పబ్లిక్‌స్కూల్ వార్షికోత్సవాలు

"విద్యార్థుల ప్రతిభను వెలికితీయటానికి టాలెంట్‌షోలు ఉపయోగపడతాయని" ఆంధ్రభూమి వార పత్రిక సంపాదకుడు కనకాంబరరాజు అన్నారు. శ్రీ కనకాంబర రాజు విజయ్ పబ్లిక్ స్కూల్ ఆర్మూర్ నిజామాబాద్ టాలెంట్‌షోలకు ముఖ్య అతిథిగా విచ్చేసారు.

శ్రీ కనకాంబరరాజు నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్ షోను ప్రారంభిస్తూ 'టాలెంట్‌షోలలో విద్యార్థుల ప్రతిభ ప్రదర్శిత మవుతుందని - విద్యార్థులకు మంచి ఉత్సాహం కలిగిస్తుందని ప్రశంసించారు. ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ విజయ్ పబ్లిక్ స్కూల్ జరిపే ఈలాంటి టాలెంట్ షోలలో ఉత్తమ విద్యార్థికి ఒక బహుమతి ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఆర్మూర్, నిజామాబాద్‌లో వున్న విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్‌షోలు చాలా ఘనంగా, ఆడంబరంగా, ఆకర్షణీయంగా, అపురూపంగా జరిగాయి. జనవరి-29 నాడు ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్‌షో జరిగితే, జనవరి 31 నాడు నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్ షో జరిగింది ఈ రెండు ఉత్సవాలకు ప్రముఖ రచయిత రచయిత్రులు ఏడుగురు హాజరుకావటం విశేషం. ఈ ఏడుగురు జనవరి 29 నాడు వచ్చి ఆర్మూర్ విజయ్‌పబ్లిక్ స్కూల్ ఉత్సవాలలో పాల్గొని జనవరి 31వరకు మూడు రోజులు నిజామాబాద్ జిల్లాలో గడపడం మరో విశేషం, వీరితోపాటు హిప్నాటిస్టు వి. నగేశ్ కూడా ఉన్నారు.

ఈ ఉత్సవాలలో ఆంధ్రభూమి ఎడిటర్ కనకాంబ రాజుతోపాటు సంచలన నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కూడా పాల్గొన్నారు. వీరితోపాటు నవలారచయిత లయిన చందుసోంబాబు, దంతూరి పండరీనాథ్, నవలారచయిత్రులయిన విజయలక్ష్మీ మురళీధర్, సామ్రర లక్ష్మీరాజ్, ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణ.

ఆర్మూర్, నిజామాబాద్ విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్‌షోలకు జనం విరివిగా వచ్చారు. ఒక స్కూల్ టాలెంట్‌షోలు జనాన్ని ఆకర్షించటం అరుదుగా జరిగే పని. అయితే విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్‌షోలు జనాన్ని ఎంతో ఆకర్షించాయి. ఈ ఉత్సవాలు ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి అమృతలత నేతృత్వంలో జరిగాయి. ఈ ఉత్సవాలు విజయవంతం కావటానికి తార, టి. వసంత, ప్రభ, సుజాత,కవిత తదితరుల కృషి ప్రధాన కారణమని చెప్పవచ్చు.

విజయ్ పబ్లిక్ స్కూల్ నిర్వహించే ఐడియల్ ఎడ్యుకేషన్ కమిటి ప్రతిఏటా యిచ్చే ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును ఈ సంవత్సరం ఆంధ్రజ్యోతి ఆర్మూర్ రిపోర్టర్ కములు గంగాధర్‌కు లభించింది. ఈ అవార్డు కింద వెయ్యి రూపాయలను గంగాధర్ గారికి ఆర్మూర్ ఉత్సవాలలో ఆంధ్రభూమి వార పత్రికా ఎడిటర్ కనకాంబర రాజు ప్రధానంచేసారు. సమాజంలోని రైతులు, విద్యార్థులు బాలల సమస్యలను చిత్రీకరించటంలో గంగాధర్‌కు అవార్డు లభించిందని న్యాయ నిర్ణేతలు ప్రకటించారు. ఈ అవార్డు న్యాయ నిర్ణేత లుగా జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఏపిటియఫ్ ప్రధాన కార్యదర్శి ఎ. శంకర్, జలపాతం ఎడిటర్ సి.హెచ్.మధు వ్యవహరించారు.

జలపాతం -
తేదీ: 3-2-1992.

6/92

ఆకర్షణీయం, అద్భుతం, అపూర్వం..
విజయ్ పబ్లిక్ స్కూల్ టాలెంట్ షో

ఆర్మూర్, నిజామాబాద్‌లలోని విజయ్ పబ్లిక్ స్కూల్ వారు తమ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన టాలెంట్ షోలు అందరినీ ఆకర్షించేలావున్నాయి అపూర్వ అనుభూతి నందించాయి.

ఆర్మూర్ సిన్నదాన, అద్దాలా రైకదానా పాటకి నృత్యం బావుంది. జానపద పాట రాసిన విధానం పాడినతీరు బావుంది. మనసును హత్తుకునే విధంగా అమృత లతగారు పాట రాసారు. పాటకు అనుగుణంగా హిమచందన్, పల్లుణి నృత్యం చేశారు. 'కంచే చేను మేస్తే....' ట్యూషన్ చెప్పే టీచర్ల మీద విమర్శలు కురిపించిన నాటిక. చాలా బావుంది. కవిత దర్శకత్వంలో 'హేప్పీబర్త్‌డే', అమృతలత గారి 'గండర గండరబాయ్....' ఆకట్టుకున్నాయి. దీపక్, ప్రభల కామెంటరీ బావుంది.

జలపాతం -
తేదీ: 17-2-1992

8/92

స్కాట్‌పై మిక్కిలి మక్కువ చూపాలి :

కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 14 (న్యూస్‌టుడే): నిజామాబాద్ జిల్లాకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్రస్థాయిలో పేరు ప్రతి ష్ఠలు గడించారని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచిపేరు తెచ్చేందుకు వారు కృషి చేయాల్సి ఉందని జిల్లా విద్యాశాఖాధికారి సాయిలు కోరారు.

అయిదు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి స్కౌట్ గైడ్స్ ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రదర్శించిన విన్యాసాలు పలువుర్ని ఆకట్టుకు న్నాయి. ఆర్మూర్‌కు చెందిన విజయ పబ్లిక్ స్కూల్ స్కౌట్‌గైడ్స్ ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ప్రేక్షకులను ముగ్దులను చేశాయి.

తేదీ :15-2-1992

7/92

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక :

ఆర్మూర్ రూరల్, మార్చి 14 (న్యూస్‌టుడే): మామిడి పల్లిలోని విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి మోహన్ సికింద్రాబాద్‌లోని ఎ.పి. స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక య్యారని ఆ స్కూల్ అడ్మినిస్ట్రేవవివ్ ఆఫీసర్ కె. సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి శిక్షణ వల్ల ప్రతి సంవత్సరం తమ స్కూల్ నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక వుతున్నారని ఆయన చెప్పారు.

15-3-1992

9/92

స్పోర్ట్స్ స్కూలుకు ఎంపికైన విద్యార్థి :

ఆర్మూర్, మార్చి 18 (న్యూస్‌టుడే): ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన నాలుగవ తరగతి విద్యార్థి మోహన్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ సికింద్రాబాద్‌కు ఎంపికైనట్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రాష్ట్రస్థాయిలో జరిగిన స్పోర్ట్స్ పోటీలలో ఎంపిక కావడం పట్ల పాఠశాల పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

19-3-1992

10/92